సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

ఏప్రిల్ 06, 2019

**లక్ష్మీ విలాస్ బ్యాంక్ మరియు
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ విలీన ప్రకటన గురించి**

లక్ష్మీ విలాస్ బ్యాంక్ (ఎల్‌వీబీ) మరియు ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఐబీహెచ్‌ఎఫ్‌ఎల్) తమ బోర్డుల ఆమోదంతో ఏప్రిల్ 5, 2019 తేదీ న వొక విలీన ప్రకటనను చేసినట్లు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకుంది. ఎల్‌వీబీ బోర్డులో ఆర్‌బీఐ నామినేట్ చేసిన ఇద్దరు నామినీ డైరెక్టర్లు ఉండటం చేత ఈ విలీనం ఆర్‌బీఐ పరోక్ష ఆమోదం పొందినట్లేనని కూడా కొన్ని ప్రసార మాధ్యమాలు పేర్కొన్నాయని రిపోర్ట్ చేయబడింది.
ఇప్పటివరకు ఈ విలీనానికి ఆర్‌బీఐ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేయడమైనది. ఎల్‌వీబీ బోర్డులో ఆర్‌బీఐ చే నియమించబడిన అదనపు డైరెక్టర్లు ఉండటం మూలాన ఈ విలీన ప్రతిపాదనకు ఆర్‌బీఐ నుంచి ఎటువంటి ఆమోదం పొందినట్లుగా కాదని కూడా స్పష్టం చేయడమైనది. అంతేగాకుండా, అదనపు డైరెక్టర్లు బోర్డ్ సమావేశం లో ఈ ప్రతిపాదనపై తమ అభిప్రాయమేమిలేదని స్పష్టంగా పేర్కొన్నారు. విలీనం కాబోయే సంస్థల నుంచి ప్రతిపాదనలు వస్తే ఆర్బీఐ ప్రస్తుత నియంత్రణ మార్గదర్శకాలు / ఆదేశాల ప్రకారం అవి పరిశీలించబడతాయి.

**యోగేష్ దయాళ్**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన : 2018-2019/2390**